# ఇంటింటికీ గులాబీ దళం



బీఆర్‌ఎస్‌లో చేరిన వినాయకనగర్ వాసులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు

- కదిలిన కార్పొరేటర్లు, నాయకులు
- భారీగా చేరికలు
- ప్రచారం జోరు పెంచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, నవంబర్ 5 : అంబర్‌పేటలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌తో పాటు కార్పొరేటర్లు బి. పద్మావెంకటరెడ్డి, ఇ. విజయ్‌కుమార్‌గౌడ్, పార్టీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి గండ్ర మోహన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, స్థానిక నా యకులు, కార్యకర్తలు, అభిమానులు బస్తీలలో ఇంటిం టా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆదివారం నల్లకుంట డివిజన్‌లోని ఓల్డ్ రామాలయం, చారీలేన్, గాంధీనగర్(లంక) తదితర ప్రాంతాలలో ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు, స్థానికులు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడ్డాయని అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి తమ పార్టీ కార్పొరేటర్లతో కలిసి కృషి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రచారంలో పార్టీకి చెందిన ప్రతి నాయకుడు, కార్యకర్త పాల్గొని అభ్యర్థి విజయానికి విశేష కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, సీనియర్ నాయకులు వి.రవీందర్‌రావు, విజయ్‌రావు, ప్రదీప్‌రావు, విజయేంద్రప్రసాద్, భూపతినాథ్, సతీష్‌చంద్ర, యూసుప్, విజయ్, బొజ్జ రాజు, నవీన్, రాజు పాల్గొన్నారు.

**డీడీ కాలనీలో...**

డీడీ కాలనీలో బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి నేతృత్వంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు అరుణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌యాదవ్, సాయిరాం, టి.రమేశ్, పద్మజ ముదిరాజ్, రజిని, మహేశ్వరి, శోభా తదితరులు అపార్ట్‌మెంట్లకు వెళ్లి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన వినాయకనగర్ బస్తీ వాసులు..**

అంబర్‌పేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ వినాయకనగర్ బస్తీ ప్రజలంతా బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బస్తీ మొత్తం తీర్మానం చేసి బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తామన్నారు. బస్తీలో మొత్తం 70 కుటుంబాలు, 300 ఓటర్లు ఉన్నారు. వీరందరికీ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినాయకనగర్ బస్తీ వాసులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉండి పరిష్కరిస్తానని చెప్పారు. డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ నాయకురాలు..**

నల్లకుంట డివిజన్‌కు చెందిన బీజేపీ పార్టీ మహిళా మోర్చా నాయకురాలు జి.లిఖితగౌడ్ తన కుమారుడితో కలిసి ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లిఖితగౌడ్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నానని తెలిపారు.



ఓల్డ్ రామాలయంలో ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు వెంకటేశ్



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్



లిఖితగౌడ్‌కు బీఆర్‌ఎస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు



డీడీ కాలనీలో కాలేరుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి, మహిళా నాయకురాళ్లు

## సమగ్ర జాతి సంఘ్ ఆత్మీయ సమ్మేళనం..



సమ్మేళనానికి హాజరైన కాలేరు వెంకటేశ్‌ను సన్మానిస్తున్న సమగ్ర జాతి సంఘ్ మహిళా ప్రతినిధులు

గోల్నాక, నవంబర్ 5 : ఆదివారం అంబర్‌పేట ఎస్‌ఆర్జీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమగ్ర జాతి సంఘ్ (మోచి) సమ్మేళననాకి ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం మోచి సామాజిక వర్గం సంపూర్ణంగా బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ... ఓ వైపు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు.. మరో వైపు అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి సబ్బండ వర్గాలు స్వచ్ఛందగా ముందుకు వచ్చి తనకు మద్ధతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగామని తెలిపారు. దీంతో పాటు బీఆర్‌ఎస్ అమలు చేసే మ్యానిఫెస్టోను కాలేరు వెంకటేశ్ వివరించారు.

## బీఆర్‌ఎస్‌లోకి అహ్మాద్ నగర్ బస్తీ మహిళలు



అంబర్‌పేట డివిజన్ అహ్మాద్‌నగర్ బస్తీ మహిళలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరిని స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ ఆదివారం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని చూసి కాలేరు వెంకటేశ్‌కు ఈ ఎన్నికల్లో మద్దతు తెలుపడంతో పాటు పార్టీలో చేరినట్లు తెలిపారు. – గోల్నాక, నవంబర్ 5

## కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారం..



అంబర్‌పేట నియోజకవర్గాన్ని నలుగున్నర ఏండ్లలోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశాడని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు అన్నారు. ఆదివారం తిలక్‌నగర్, గోల్నాక తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్‌రావు, రవి, రాజు, రాజేశ్, అరుణ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, నవంబర్ 5

**PUBLIC NOTICE**

The general public are hereby informed that our client Vijaya Apartments, Plot No.13, H.No. 2-2-1144/27/1, New Nallakunta, Ward No.3, Bagh Amberpet, Hyderabad-500044, Telangana intends to demolition of building as per GHMC Notice bearing No.1/27/1144/DILP/ TPS/C16/ GHMC/ 2023, dated 17-08-2023 and reconstruction of the building i.e. bearing Municipal H.No. 2-2-1144/27/1, admeasuring 878 Sq.yards or 734 Sq.meters situated at New Nallakunta, Ward No.3, Bagh Amberpet, Hyderabad-500044, Telangana State. who is holding title of the property.

**Boundaries of Plot No.13 (H.No. 2-2-1144/27/1) are here under shown: North:** H.No. 2-2-1144/27/A, belonging to Smt. A.Sulochana, **South:** Plot No.11, belongingtp Sri B.Pratapa Reddy, **East:** 25 Feet Road, **West:** Plot belonging to Sri R.S.Rao.

Therefore, the general public are hereby informed that any person or persons including Banks and Financial Institutions having any kind of objection, right, claim or interest or title by way of Mortgage or pledge or in any other manner in respect of the above said property, such person shall contact the undersigned within 30 days from the date of publication of this notice, along with documentary evidence in person, otherwise our client shall proceed with the demolition of building and reconstruction of the building as per law in his favour and any claim or objection thereafter shall be deemed to have been waived.

Sd/- **P. VIJAY HINDHU,** Advocate,
High Court of Telangana,
H.No. 2-2-1103/9, Sri Krishna
Seethaladevi Temple, Veg. market,
Golnaka, Amberpet, Hyderabad -500013,
Telangana State, Cell : 9985545506.
Email ID:pvijayhindhu@gmail.com

## రూ. వంద కోట్లతో సీఆర్‌ఎంపీ రోడ్ల ఏర్పాటు



అద్దంలా మెరుస్తున్న శివంలో నిర్మించిన సీఆర్‌ఎంపీ రోడ్డు

అంబర్‌పేట, నవంబర్ 5: అంబర్‌పేట నియోజకవర్గంలో రూ. వంద కోట్లతో సీఆర్‌ఎంపీ(కాంప్రెన్సివ్ రోడ్ మెయిన్‌టెనెన్స్ ప్రోగాం) రోడ్ల నిర్మాణం జరిగింది. నియోజకవర్గంలో ఉన్న కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్అంబర్‌పే ట తదితర డివిజన్ల పరిధిలోని ప్రధాన రోడ్లన్నీ సీఆర్‌ఎంపీ కిందకు వస్తాయి. ఇటీవలనే ఆ రోడ్లను బాగు చేశారు. ఈ ప్రోగ్రాం కింద రోడ్ల వేయడం, వాటి నిర్వహణ బాధ్యతను కూడా ఏజెన్సే చూస్తుంది. ప్రధాన రోడ్లు కావడంతో వాటి నిర్మాణం, బాధ్యతను జీహెచ్‌ఎంసీ ఒక ఏజెన్సీకి అప్పగించింది. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ఈ రోడ్ల నిర్మాణం జరిగింది. దీంతో వాహనదారులు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా ప్రయాణం సాగిస్తున్నారు.

**ఎక్కడెక్కడ అంటే?**

నియోజకవర్గంలోని కాచిగూడ బిగ్‌బజార్ చౌరస్తా నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్ వరకు, కాచిగూడ పీఎస్ నుంచి నింబోలిఅడ్డా వరకు, వైఎంసీఏ నుంచి కాచిగూడ బిగ్‌బజార్ వరకు, వైఎంసీఏ నుంచి బర్కత్‌పుర చమన్,తెలంగాణ యువతి మండలి చౌరస్తా, ఫీవర్ దవాఖాన చౌరస్తా, శంకర్‌మఠ్ మీదుగా ఓయూ చౌరస్తా వరకు సీఎంఆర్‌ఎఫ్ రోడ్లను ఏర్పాటు చేశారు. అలాగే ఫీవర్ చౌరస్తా నుంచి తిలక్‌నగర్ చౌరస్తా వరకు, ఓయూ చౌరస్తా నుంచి శివం రోడ్డు మీదుగా ఛే నంబర్ చౌరస్తా వరకు, శ్రీరమణ చౌరస్తా నుంచి అలీకేఫ్ వరకు, అలీ కేఫ్ నుంచి జిందాతిలస్మాత్ మీదుగా గోల్నాక వరకు ఈ రోడ్ల నిర్మాణం జరిగింది. మొత్తం రూ.100 కోట్లతో వీటిని నిర్మించారు. ప్రస్తుతం ఈ రోడ్లన్నీ గుంతలు లేకుండా వాహనదారులలు ఇబ్బందులు పడకుండా చేశారు.

**వందకోట్లతో రోడ్లు అభివృద్ధి**

అంబర్‌పేట నియోజకవర్గంలో రూ.100 కోట్లతో సీఆర్‌ఎంపీ రోడ్ల నిర్మాణం చేపట్టాం. నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లన్నీ ఈ ప్రోగ్రాం కింద నిర్మించాం. ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్లన్నీ సుందరంగా తీర్చిదిద్దాం. వీటి నిర్వహణ కూడా ఏజెన్సీ చేపట్టడంతో ప్రజలకు, వాహనదారులకు ఎలాం టి ఇబ్బంది కలుగదు.

– ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్